సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 111 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం | 22.08.2025



## జనగామకు కొత్త కమిషనర్

- బాధ్యతలు స్వీకరించిన మహేశ్వర్ రెడ్డి

3 లో



# బంజారాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

- హుస్నాబాద్‌లో ఘనంగా తీజ్ వేడుకులు
- ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, మన చౌరాస్తా :**

బంజారాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని బంజారా భవన్ లో జరిగిన తీజ్ ఉత్సవాల్లో మంత్రి పొన్నం పాల్గొన్నారు. తీజ్ ఉత్సవాల్లో భాగంగా సేవలాల్ మహరాజ్ కి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సంప్రదాయకంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తలపై గోధుమల మొలకల బుట్ట పెట్టిన బంజారా మహిళలతో కలిసి మంత్రి నృత్యం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ కేంద్రంలో మన సంప్రదాయాలకు అనుగుణంగా బంజారా భవన్ లో ఘనంగా ఉత్సవాలు జరుపుకుంటున్నామని అన్నారు. ఇది సంప్రదాయాలకు గిరిజన ఆచారాలకు సర్వేజన సుఖినోభవ సమాజంలో అందరం బాగుండాలి సేవలాల్ మహరాజ్, మేరీమా యాడి ఆశీర్వాదంతో పాడి పంటలతో సుఖ సంతోషాలతో అందరూ బాగుండాలన్నారు. ఈ ఆచారం మన అందరి విశ్వాసం అని అన్నారు. తెలంగాణ మొత్తం ముఖ్యంగా హుస్నాబాద్ నియోజకవర్గం లో పాడి పంటలతో ,మంచి సమృద్ధి వర్షాలతో వాతావరణం ప్రకృతి సహకరించి ,ఆయు



ఆరోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడిని సేవాలాల్ మహరాజ్ ను మెరీమాయాడ ను ప్రార్థిస్తున్నాని తెలిపారు. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని 1978లో ఇందిరా గాంధీ గిరిజనుల అభ్యున్నతికి ఎస్టీ హోదా కల్పించారని అన్నారు. గిరిజనుల్లో అభివృద్ధిలోకి వచ్చినవారు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నవారు, ఆర్థికంగా బలంగా ఉన్నవారు మన వర్గాల్లో ఆర్థికంగా ఇబ్బందిగా ఉన్నవారికి సహకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మీ వర్గాల సహకారానికి మీరంతా ఒక కూటమిగా ఉండాలని విద్యా కటాక్షం,లక్ష్మీ కటాక్షం ఉన్నవాళ్ళు పెదవాళ్లకి అండగా ఉన్నప్పుడే అందరం సమష్టిగా అభివృద్ధి చెందుతామన్నారు. 'నేను శాసన సభ్యుడిగా అయ్యే ముందు సంఘం నిర్మాణ బాధ్యత నాదే అని చెప్పా రూ.45 లక్షలు ఇచ్చాను రోడ్డు వేశా.. విద్యుత్ స్తంభాలు వేశానాని, భవనం పూర్తి చేసే బాధ్యత నాది' అని మాట ఇచ్చారు. కొంత ఆర్థికంగా ఉన్నవాళ్ళు పేదలకు అండగా ఉండాలని చెప్పా, కాని దానిని కూడా రాజకీయంగా చేస్తున్నారని బాధపడ్డారు. కార్యక్రమంలో బంజారా నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జనగామలో వైభవంగా పోచమ్మ బోనాలు

3

- పోలీసుల భారీ బందోబస్తు



## బాలల సంరక్షణ అందరి బాధ్యత

2

- కలెక్టర్ రిజ్వాన్ బాషా



## బతుకమ్మకుంటను మరింత తీర్చిదిద్దాలి

2

- అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్



# బతుకమ్మకుంటను తీర్చిదిద్దాలి

**జనగామ, మన చౌరాస్తా :** అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పట్టణంలోని మునిసిపాలిటీ పరిధిలో చేపడుతున్న బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను మున్సిపాలిటీ ఇంజనీరింగ్ ఉద్యాన శాఖ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. వాకింగ్ ట్రాక్ పనులను పరిశీలిస్తూ మొరం నింపి అందంగా తీర్చిదిద్దాలన్నారు. విద్యుత్తు వైర్లు సరిచేసి లైట్స్ అన్ని వెలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిల్డ్రన్ పార్క్ లో మట్టి అంటకుండా ఆట వస్తువులు చుట్టు ఇసుకను నింపాలని సూచించారు. పార్క్ ఆవరణలో చెత్త చెదారం ఉండరాదని అవసరమైన చోట డస్ట్ బిన్స్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. పార్కు నిర్వహణ ఎల్లవేళలా చేపడుతూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అందమైన పూల మొక్కల కోసం అడుగులోతు మట్టిని తీయించి ఎర్ర మట్టిని పోయాలని సూచించారు. నీటిలో పేర్కొన్న నాచును తొలగించేందుకు మత్స్యశాఖ అధికారి సహకారం తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ రావు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.







# బాలల సంరక్షణ అందరి బాధ్యత

- **మానవ అక్రమ రవాణాపైన అవగాహన అవసరం**
- **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ, మన చౌరాస్తా :** బాలల రక్షణ అనేది ప్రతీ ఒక్కరి బాధ్యత అని, వారి భవిష్యత్తును సురక్షితంగా, సంతోషంగా మార్చడానికి అందరూ కృషి చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం బాల బాలికల రక్షణ, మానవ అక్రమ రవాణా అనే అంశాల పైన ప్రజ్వల ఎన్జీవో ఆధ్వర్యంలో ఏకశిల బీఆర్ కాలేజీలో జిల్లా రిసోర్స్ పర్సన్ కి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై మాట్లాడారు. జిల్లాలో ఉన్న ప్రతి చిన్నారి రక్షణ ప్రథమ కర్తవ్యం గా అందరూ పరిగనించాలన్నారు. చిన్నారుల ప్రాథమిక అవసరాలు తీరుస్తూనే.. శారీరక, మానసిక లేదా లైంగిక వేధింపులకు గురికాకుండా చూసుకోవడం కూడా అత్యంత ప్రాధాన్యమన్నారు. పిల్లలకు విద్య, వైద్యం,. ఆహారం ఆశ్రయం పొందే హక్కు ఉందని, వారు హింస, దోపిడీ, అక్రమ రవాణాకు గురి కాకుండా చూసుకోవలిసిన బాధ్యత మనపై ఉందన్నారు. బాలల రక్షణకు అధికారుల కృషి తో పాటు సమాజం నుంచి కూడా సహకారం తప్పనిసరిగా ఉండాలన్నారు. వివిధ కార్యక్రమాల ద్వారా బాల బాలికల సంరక్షణ కోసం ఉన్న చట్టాలు, విధానాలను, రక్షణ సేవలను, హక్కుల గురించి అవగాహన కల్పించాలన్నారు. బాలల రక్షణ విద్యార్థి దశలో క్లిష్టమైనదని, బాల బాలికలు 12 సంవత్సరాల పాటు పాఠశాలల్లో గడుపుతారని, అందుకని పాఠశాల యాజమాన్యం, పిల్లల తల్లిదండ్రులు వారి సంరక్షణ కోసం ప్రధాన భూమికను నిర్వహించాలన్నారు. ఈ అవగాహన సదస్సులో అభ్యసించిన అంశాలను కాంప్లెక్స్ సమావేశాలు, తల్లిదండ్రులతో జరిగే సమావేశాలలో చర్చించి వారికి కూడా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కోర్స్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, జీసీడీవో గౌసియా బేగం, సెంటర్ ఇంచార్జ్ మల్లిఖార్జున్, ప్రజ్వల ఎన్జీవో ప్రతినిధులు అంబర్ సింగ్, కృష్ణవేణి, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# బంద్‌ను విజయవంతం చేయండి

జనగామ, మన చౌరాస్తా : చేతివృత్తుల పొట్టలు కొట్టే మార్వాడి షాపులు గో బ్యాక్ అంటూ చేపట్టే నేటి బంద్‌ను విజయవంతం చేయాలని జనగామ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వలబోజు చక్రపాణి పిలుపునిచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 22న ఓయూ జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపునకు జనగామ విశ్వ బ్రాహ్మణ సంఘం, పట్టణ స్వర్ణకార సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని అన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు రామేశ్వరాచారి, స్వర్ణకార సంఘం నాయకులు వలబోజు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.






# భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి : రోహిత్ సింగ్

**రఘునాపథల్లి, మన చౌరాస్తా :** అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ రఘునాథపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా భూ భారతిలో దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.భూభారతిలో నమోదైన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం తగదని వేగంగా పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట తహశీల్దార్ ఫణి కిషోర్, గిర్దావర్ శరత్ చంద్ర, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక పక్కదారి పట్టిస్తున్రు

**పోచన్నపేట గ్రామస్తుల ఆరోపణ**

**బచ్చనపేట, మన చౌరాస్తా :** ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుకను పక్కదారి పట్టిస్తున్నారని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి కూపన్ ఉంటేనే ఇసుక తరలించాలని పోచన్నపేట గ్రామస్తులు వెల్లడించారు. జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తహసీల్దార్ రామానుజాచారి, ఎస్సై హమీద్, ఎంపీడీవో మల్లికార్జున్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు వంశీకృష్ణ, మునువర్లువెల్లి గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయగా గ్రామస్తులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పేర ఇసుక పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల కూపన్ ఇచ్చిన వారికి తామే ఇసుక పోస్తామని వెల్లడించారు. ఇసుక కూన్ దారులు పంచాయతీ కార్యదర్శి అనుమతి మేరకు ఇసుక తరలించాలన్నారు. అక్రమంగా పోచన్నపేట వాగు నుంచి తట్టెడు ఇసుక తరలించనివ్వమని వారు అన్నారు. తహసీల్దార్ రామానుజాచారి, ఎస్సై హమీద్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక తరలింపులో ఇబ్బందులు పెట్టకూడదని అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పోచన్నపేట గ్రామస్తులు సహకరించాలని ఇసుక కూపన్లు ఉన్నవారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఇసుక తరలించాలని వారు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట్, గ్రామస్తులు గూడ సిద్ధారెడ్డి, కంసాని మహేందర్ రెడ్డి, కిష్టయ్య, ఫిరోజ్, సద్ది సోమిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పోచమ్మ బోనాలు

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలో పోచమ్మ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ధర్మకంచ, సంజయ్ నగర్ వాసులు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ జరుపుకున్నారు. గురువారం సాయంత్రం డప్పు చప్పుళ్లతో, పోతరాజుల విన్యాసాలతో, శివసత్తుల పూనకాలతో ధర్మకంచ నుంచి బొడ్రాయి మీదుగా దేవాలయానికి మహిళలు సామూహికంగా బోనాలతో వచ్చి అమ్మవారికి సమర్పించారు. 'తల్లీ సల్లంగ చూడు..' అంటూ అమ్మవారిని వేడుకున్నారు. బోనాల పండుగ నేపథ్యంలో జనగామ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.





# స్మృతి వనం ఆహ్లాదకరంగా ఉండాలి

- పాలకుర్తిలో కలెక్టర్ పర్యటన
- స్మృతి వనం, ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

**పాలకుర్తి, మన చౌరాస్తా :** స్మృతి వనంలో ఆహ్లాద కరమైన వాతావరణం ఉండేలా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం పాలకుర్తి మండలంలో కలెక్టర్ పర్యటించారు. ముందుగా శ్రీసోమేశ్వర ఆలయానికి సమీపంలో ఉన్న స్మృతి వనాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్మృతి వనం పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండాలని, ఆలయానికి వచ్చే భక్తులు సందర్శించి కాసేపు గడిపే విధంగా తీర్చి దిద్దాలన్నారు. విద్యుత్, సీసీ కెమెరాలు, పిల్లల ఆట వస్తువులు, వనిత టీ స్టాల్ ఏర్పాటు, వాచ్ మెన్, తాగు నీటి



వసతి తదితర మౌలిక వసతుల ఏర్పాటుకు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మండల సమాఖ్య సమావేశాల నిర్వహణ కోసం కేటాయించిన ఫంక్షన్ హాల్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి ని కలెక్టర్ పరిశీలించారు. మండలంలోని ప్రజల అవసరాల నిమిత్తం వారు ఏదైనా ఫంక్షన్ లను నిర్వహించు కునేలా ఎలాంటి ఇబ్బంది లేకుండా వసతులు ఉండాలన్నారు. అనంతరం మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఇప్పటి వరకు యూరియా తీసుకున్న రైతుల వివరాలను రిజిస్టర్లో నమోదు చేశారా లేదా అని చూశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సరిపడా యూరియా ఉన్నప్పటికీ కొరత సృష్టించాలని ప్రయత్నిస్తే చర్యలు తప్పవన్నారు. రైతులను ఎక్కువ సేపు వెయిటింగ్ చేయించకుండా యూరియా అమ్మకాలు త్వరగా కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి ఇతర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## జనగామ మున్సిపల్ కమిషనర్‌గా మహేశ్వర్ రెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పురపాలక కమిషనర్ గా డి. మహేశ్వర్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బొకేను అందించారు. ప్రస్తుతం వెయిటింగ్‌లో ఉన్న మహేశ్వర్ రెడ్డి జనగామకు నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా జనగామ కమిషనర్ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు రామగుండం అసిస్టెంట్ కమిషనర్ గా ప్రభుత్వం బదిలీ చేసింది.

## గణపతి మండపాలకు అనుమతి తప్పనిసరి : ఎస్సై

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న వినాయక మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎస్సై హమీద్ సూచించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు గ్రామాల్లో జరుపుకునే వినాయక నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. విగ్రహం ఎత్తు ఎంత ఉందో, ఏఏ గ్రామంలో ఎన్ని ఏర్పాటు చేస్తున్నారో వివరాలను పోలీస్ స్టేషన్లో అందజేయాలన్నారు. యూత్ కమిటీ సభ్యులు, నిర్వాహకులు ప్రశాంతంగా ఉత్సవాలు జరిగేలా కృషి చేయాలన్నారు. ఈ నెల 22 న ప్రతీ ఒక్క నిర్వాకుడు పోలీస్ స్టేషన్‌కు రావాలని ఆయన సూచించారు. వివరాలను అందించి ఉత్సవాల విజయవంతానికి సహకారం అందించాలన్నారు.



## భోజన విషయంలో జాగ్రత్తలు పాటించాలి

భీమదేవరపల్లి, మన చౌరాస్తా : విద్యార్థులకు అందించే భోజనం విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని హనుమకొండ అడిషనల్ కలెక్టర్ ఆర్ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం నాడు భీమదేవరపల్లి మండలం లో ఆకస్మిక పర్యటన చేశారు. మొదటగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులు పరిశీలించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలలు సందర్శించి భోజన సమయం కావడంతో విద్యార్థులను వంటలు ఏ విధంగా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. కూరలు నీళ్ల చారు లాగా కాకుండా క్వాలిటీ పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ముల్కనూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి నార్మల్ డెలివరీలు జరిగే విధంగా వైద్య సిబ్బంది గర్భవతులకు అవగాహన కలిగించాలని ఆయన అన్నారు. ఆయుష్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నడుస్తున్న యోగ కేంద్రాన్ని అయిన సందర్శించి ఇటీవలే యోగ ఇన్స్ట్రక్టర్ పై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా ఉంది

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** మండలంలోని రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారి విద్యాకర్రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడుతూ, పీఏసీఎస్ కార్యాలయం ద్వారా 176 బస్తాల యూరియా ఇప్పటికే పంపిణీ చేసినట్లు, అదనంగా మరో 20 టన్నుల యూరియా రాత్రి వరకు అందుబాటులోకి వస్తుందని ఆయన వెల్లడించారు. జిల్లాలో ఎక్కడా యూరియా కొరతలేదని, కలెక్టర్ ఆదేశాల మేరకు సరఫరా జరుగుతోందని స్పష్టం చేశారు. రైతులు అవసరమున్న మేరకే



యూరియాను కొనుగోలు చేయాలని సూచించారు.యూరియాకు బదులుగా నానో యూరియా కూడా మండలంలోని అన్ని షాపుల్లో లభిస్తుందని, ఇది కూడా బస్తా యూరియాతో సమాన ఫలితాలను ఇస్తుందని ఆయన వివరించారు. ఎకరానికి 500 ఎంఎల్ నానో యూరియా సరిపోతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యాకర్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో గ్రామాల నుంచి పలువురు రైతులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ ఎస్సైగా రాజు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ఎస్సైగా ఎం.రాజు గురువారం బాధ్యత స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై కొత్త కొండ వీరభద్ర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, గతంలో ఇక్కడ పనిచేసిన సాయిబాబా వర్ధన్నపేటకు బదిలీపై వెళ్లారు.



## వైభవంగా సోమేశ్వర మాస కళ్యాణం

పాలకుర్తి, మన చౌరాస్తా : శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా చండిక అమ్మవారి ఆలయంలో గురువారం చండికాసమేత శ్రీసోమేశ్వర స్వామివారికి మాస కళ్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు పాల్గొన్నారు.



## బెస్ట్ ఫొటోగ్రాఫర్‌గా వేణుగోపాల్

**వరంగల్, మన చౌరాస్తా :** ప్రపంచ ఫొటోగ్రఫీ డే ని పురస్కరించుకుని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ వారు నిర్వహించిన ఉత్తమ వార్త చిత్రానికి జనగామకు చెందిన సాక్షి సీనియర్ ఫొటో జర్నలిస్ట్ గోవర్ధనం వేణుగోపాల్ అవార్డు లభించింది. ఈ అవార్డును గురువారం ప్రెస్ క్లబ్ జరిగిన ఓ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, క్లబ్ కోశాధికారి బొల్ల అమర్, క్లబ్ ఉపాధ్యక్షులు అల్లం రాజేష్ వర్మ, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




మన చౌరాస్తా
The Complete News way
22.08.2025 శుక్రవారం
Mana Chourasta






# విశ్వంభర మరోమా వాయిదా

## వచ్చే ఏడాదికి మార్చినట్లు చిరు వెల్లడి

మెగాస్టార్ చిరంజీవి హీరోగా రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర' సినిమాకు వశిష్ఠ దర్శకత్వం వహిస్తుండగా, చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం ఇప్పటికే చాలా సార్లు వాయిదా పడిరది. వాస్తవానికి 2025 సంక్రాంతికే ఈ సినిమా రిలీజ్ కావల్సి ఉన్నా సమ్మర్‌కి పోస్ట్ పోన్ చేశారు. అయితే ఇప్పటికే మూవీకి సంబంధించి విడుదలైన గ్లింప్స్ కి నెగిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా వి.ఎఫ్.ఎక్స్ గురించి చాలా నెగిటివ్ కామెంట్స్ వినిపించాయి. దీంతో నిర్మాతలు క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కాకూడదు అని భావించి మూవీని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. క్వాలిటీ ఔట్ పుట్ తోనే సినిమాని జనాల్లోకి వదలాలని భావించారు చిత్ర బృందం. కొద్ది సేపటి క్రితం యూవీ క్రియేషన్ చిన్న వీడియోని విడుదల చేయగా, ఇందులో చిరంజీవి ఆసక్తికర విషయాలు తెలియజేశారు. మూవీ ఆలస్యానికి కారణం మీకు అత్యున్నత ప్రమాణాలతో, బెస్ట్ క్వాలిటీతో మూవీని మన ముందుకు తీసుకురావాలనే చిత్ర బృందం ఇంత సమయం తీసుకుంటుందని చిరంజీవి అన్నారు. ఇది చందమామ కథలాగా సాగిపోయే అద్భుతమై కథ. చిన్న పిల్లలతో పాటు పెద్దవాళ్లలో ఉండే చిన్న పిల్లలకి ఈ సినిమా బాగా నచ్చుతుంది అని చిరంజీవి అన్నారు. ఇక మూవీని 2026 సమ్మర్‌కి విడుదల చేయనున్నట్టు చిరంజీవి స్వయంగా చెప్పుకొచ్చారు. మూవీ విషయానికి వస్తే.. ఈ చిత్రం భారత పురాణాల ఆధారంగా రూపొందుతున్న ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్. 'మన పురాణాల ప్రకారం మొత్తం 14 లోకాలు ఉన్నాయని చెబుతారు. యమలోకం, పాతాళం, స్వర్గం వంటి వాటి వరకు సినిమాల్లో చాలామంది చూపించారు. కానీ 'విశ్వంభర'లో ఆ 14 లోకాలకు మూలమైన 'సత్యలోకాన్ని' చూపించబోతున్నాం అని ఇటీవల దర్శకుడు చెప్పుకొచ్చారు. ఈ కథలో కథానాయకుడు ఆ లోకానికి ఎలా వెళ్తాడు? అక్కడి నుంచి కథానాయికను భూమిపైకి ఎలా తీసుకొస్తాడు? అన్న అంశం చుట్టూ సినిమా ఉంటుందని చెప్పాడు. ఇది ఒక రకమైన మిస్టిక్ యాత్రగా ఉంటుందని సమాచారం. ఈ సినిమా కోసం భారీ బడ్జెట్ తో అద్భుతమైన సెట్స్ వేసి చిత్రీకరణ జరుపుతున్నట్టు చిత్రబృందం వెల్లడిరచింది. ప్రతీ సన్నివేశం గొప్ప విజువల్ ఎఫెక్ట్స్‌తో కూడి ఉండేలా డిజైన్ చేస్తున్నారు. అందుకే ఇది చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత విజువల్‌గా రిచ్ సినిమా అవుతుందని భావిస్తున్నారు. చిరంజీవికి జోడీగా త్రిష నటించగా, మరో కీలక పాత్రలో ఆషికా రంగనాథ్ కనిపించనున్నారు. యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నప్పటికీ, ఇది పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు ఇతర భాషలలో కూడా విడుదల కానుంది.



## దర్శకత్వంలోకి

# నేహాశర్మ

చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది నేహా శర్మ. ఈ సినిమా తర్వాత నేహా శర్మ పలు తెలుగు, హిందీ సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయాయి. అయితే నేహా శర్మ సినిమాలతో బ్రేక్ అందుకోలేకపోయినా ఏ మాత్రం నిరాశ చెందకుండా సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటూ అందరిలో జోష్ నింపుతోంది. కాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ బ్యూటీ- ఇక డైరెక్టర్‌గా తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అవుతుంది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ అజయ్ దేవ్‌గన్ నిర్మించనున్న పీరియాడిక్ క్రియేచర్ డ్రామాకు నేహాశర్మ దర్శకత్వం వహించనుందన్న వార్త ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా మారింది. ఓ లీడిరగ్ ఓటీ-టీ- ప్లాట్ ఫాం భాగస్వామ్యంతో 1945 బ్యాక్ డ్రాప్‌లో సాగే కథ నేపథ్యంలో రాబోయే సినిమాను నేహాశర్మ డైరెక్ట్ చేయనుందంటూ బీటౌన్‌లో కథనాలు రౌండప్ చేస్తున్నాయి.మరి అజయ్ దేవ్‌గన్ టీ-ం ఎలాంటి కథను రెడీ చేసిందనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌లో ఉండగా.. గ్లామర్ డాళ్ నేహా శర్మ దర్శకత్వం వహిస్తుందన్న వార్తలతో సినిమాపై క్యూరియాసిటీ- అమాంతం పెరిగిపోతుంది. సిద్ధాంత్ చతుర్వేది, మోహిత్ రైనా లీడ్ రోల్స్‌లో నటించనున్న ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది అక్టోబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ షురూ కానున్నట్టు- సమాచారం. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఇక హీరోయిన్‌గా సరైన బ్రేక్ అందుకోలేకపోయిన నేహాశర్మ దర్శకురాలిగా మంచి సక్సెస్ అందుకోవాలని అందరూ విష్ చేస్తున్నారు.